క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి సహకరించాలి

● ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ప్రసాదాల గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం పాతపట్నం నీలమణిదుర్గ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. వైఎస్సార్‌సీపీ దేవాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య అమ్మవారి ఆలయంలో రూ.3.5 లక్షల సొంత నిధులతో నిర్మాణం చేపట్టిన ప్రసాదం పంపిణీ గదిని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నూలు ఈశ్వర రావు, ఈఓ టి.వాసుదేవరావు, రాష్ట్ర దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య, ఎంఎస్ఎం డైరెక్టర్ వెంకటరమణ, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను సత్కరిస్తున్న పాస్టర్ల సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: జిల్లాలో ఉన్న గుర్తింపు పొందిన చర్చి పాస్టర్లకు ప్రతినెలా గౌరవ వేతనం ఇచ్చి ఆదుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా పాస్టర్ల సంఘం ప్రతినిధులు కిరణ్ కుమార్, జార్జి ముల్లర్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నరసన్నపేటకు వచ్చిన వీరు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమను అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి అండగా ఉండాలని పాస్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, బార్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

సత్సంగం నిర్వహణకు షెడ్ ఏర్పాటు



సత్సంగం నిర్వహిస్తున్న రామకృష్ణ శర్మ

సారవకోట: మండలంలోని తొగిరి గ్రామంలో గల కాళహస్తీశ్వర, జ్ఞాన ప్రసన్నాంబికా ఆలయ ప్రాంగణంలో సోమవారం షెడ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ప్రతినెలా ఈ ఆలయ ప్రాంగణంలో సత్సంగం కార్యక్రమం నిర్వహించేందుకు వీలుగా పిల్లా రాధాబాయి, పిళాకల వరహాలమ్మ, ధర్మాన తేజ, సడగాన మల్లేష్, నట్టిమి రమేష్ విరాళాలు అందించారు. ఈ విరాళాలతో షెడ్ నిర్మాణం చేపట్టారు. ఇప్పిలి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సత్సంగ నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నామగిరిదాసు, పిల్లా నందకిశోర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదానం..



వృద్ధులకు అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఆమదాలవలస రూరల్: పట్టణంలోని కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. పట్టణంలో గల వృద్ధులు, దివ్యాంగులకు ఫౌండేషన్ ద్వారా 30 మందికి అన్నప్రసాదం పంపిణీ చేసినట్లు ఫౌండర్ చిగురుపల్లి చిన్ను తెలిపారు. ప్రతినెలా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజ సేవ చేసేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

నేడు లబ్బలో జగనన్న ఆరోగ్య సురక్ష

కొత్తూరు: ఈ నెల 25 తేదీన మండలంలోని లబ్బ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు తహసీల్దార్ చక్రవర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సచివాలయం పరిధి ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

వివాహిత అదృశ్యం

సారవకోట: మండలంలోని అవలింగి గ్రామానికి చెందిన వివాహిత ఈ నెల 21 నుంచి కనిపించడం లేదని ఆమె భర్త స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఈ నెల 21న చీడిపూడి గ్రామంలో గల వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. హెచ్‌సీ సింహాచలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోలాకి: మబగాంలోని విజయదశమి పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయం వద్ద తిరువీధి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: నీలమణిదుర్గ అమ్మవారి చిత్రపటాన్ని ఎమ్మెల్సీ వరుదు కల్యాణికి అందజేస్తున్న ఆలయ ఈఓ వాసుదేవరావు

దసరా సందడి

దసరా పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విజయదశమి సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో వాహన పూజలు చేశారు. పలు గ్రామాల్లో సామూహిక కుంకుమార్చనలు, కలశ పూజలు, అన్నసంతర్పణలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: శ్రీముఖలింగంలో పూజలు అందుకుంటున్న వారాహి అమ్మవారు



సారవకోట: బురుజువాడలో దుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నరసన్నపేట: ఉర్లాం మార్కెట్ కూడలి వద్ద మహిసాసురమర్ధిని అవతారంలో దుర్గాదేవి



ఎల్.ఎన్.పేట: తురకపేట సెంటర్‌లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు



కొత్తూరు: కొత్తూరులోని నీలమణిదుర్గ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న వాహన యజమానులు



నరసన్నపేట: పైడితల్లి ఆలయం వద్ద భక్తుల సందడి



నరసన్నపేట: నరసన్నపేట పట్టణంలో ఊరేగింపు నిర్వహిస్తున్న భవానీలు



జలుమూరు: శ్రీముఖలింగంలో అమ్మవారిని తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో అమ్మవారికి హోమం నిర్వహిస్తున్న భక్తులు



బూర్జ: దొంకలపర్తలో అన్నసమారాధన నిర్వహిస్తున్న గ్రామస్తులు



ఆమదాలవలస రూరల్: దూసిలో దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు



నరసన్నపేట: సంతపేటలోని భ్రమరాంభికా మల్లికార్జున ఆయలంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు



ఎల్.ఎన్.పేట: తురకపేట సెంటర్‌లో అమ్మవారి వారాల సందడి



కొత్తూరు: అల్లు వీధిలో భవానీ మాతకు మొక్కులు చెల్లించేందుకు ఘటాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

ప్రభుత్వ ఆస్పత్రులకు..

మహర్దశ

● మూడు దశల్లో నాడు–నేడు అభివృద్ధి పనులు
● రెండు సీహెచ్‌సీలకు రూ.8.23 కోట్లు, 9 పీహెచ్‌సీలకు రూ.5.01 కోట్లు మంజూరు



మెళియాపుట్టి పీహెచ్‌సీ



పాతపట్నం సీహెచ్‌సీ

పాతపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న నాడు–నేడు కార్యక్రమం ద్వారా సర్కారు ఆస్పత్రుల రూపురేఖలు మారనున్నాయి. కార్పొరేట్‌కు దీటుగా సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మారనున్న రూపురేఖలు..

సీఎం వైఎస్ జగన్‌మోహనర్ రెడ్డి రాష్ట్రంలో మూడు ముఖ్య విషయాలపై దృష్టి సారించారు. విద్య, వైద్యం, వ్యవసాయం గ్రామీణ వాసులకు ప్రస్తుతం అందనంత ఎత్తులో ఉన్నాయి. చదివించలేని విద్యార్థులకు అమ్మఒడి, రైతన్నలకు రైతు భరోసా, ప్రజలు అందుబాటులో జగనన్న సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. అందరికీ అత్యంత ముఖ్యమైనది వైద్యం. ప్రస్తుతం పేద, మధ్య తరగతి వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరుస్తున్నారు.

నియోజకవర్గంలో ఇలా..

నియోజకవర్గంలోని పాతపట్నం, కొత్తూరు సీహెచ్‌సీలతోపాటు 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. పాతపట్నం మండలంలోని రెండు పీహెచ్‌సీలు, మెళియాపుట్టి మండలంలోని మూడు పీహెచ్‌సీలు, హిరమండలంలోని రెండు, కొత్తూరు మండలంలో రెండు, ఎల్.ఎన్.పేట మండలంలో రెండు సీహెచ్‌సీలున్నాయి.

మూడు దశలలో అన్నింటిని ఒకేసారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మొదటి దశలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న సబ్ సెంటర్లను పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నారు.

నియోజవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రులు, నిధుల వివరాలు ఇలా..

మండలం	ప్రాంతం	ఆస్పత్రి	నిధులు
పాతపట్నం	పాతపట్నం	సీహెచ్‌సీ	రూ.4.20 కోట్లు
కొత్తూరు	కొత్తూరు	సీహెచ్‌సీ	రూ.4.03 కోట్లు
పాతపట్నం	బైదలాపురం	పీహెచ్‌సీ	రూ.58 లక్షలు
పాతపట్నం	గంగువాడ	పీహెచ్‌సీ	రూ.39 లక్షలు
మెళియాపుట్టి	మెళియాపుట్టి	పీహెచ్‌సీ	రూ.48 లక్షలు
మెళియాపుట్టి	చాపర	పీహెచ్‌సీ	రూ.51 లక్షలు
మెళియాపుట్టి	కరజాడ	పీహెచ్‌సీ	రూ.53 లక్షలు
హిరమండలం	హిరమండలం	పీహెచ్‌సీ	రూ.86 లక్షలు
హిరమండలం	చొర్లంగి	పీహెచ్‌సీ	రూ.55 లక్షలు
కొత్తూరు	కురిగాం	పీహెచ్‌సీ	రూ.60 లక్షలు
ఎల్.ఎన్.పేట	ఎల్.ఎన్.పేట	పీహెచ్‌సీ	రూ.51 లక్షలు



పాతపట్నం సీహెచ్‌సీలో ఓపీ విభాగం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. నాడు–నేడు ద్వారా మూడు దశల్లో ఆస్పత్రుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందిస్తూ రోగులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం వైద్యం కోసం రూ.కోట్లు కేటాయిస్తూ, ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు, చికిత్సలు అందిస్తోంది. జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారు.

– రెడ్డి శాంతి, ఎమ్మెల్యే, పాతపట్నం

చివరి దశకు పనులు



నియోజకవర్గంలో సామాజిక ఆస్పత్రులతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మూడు దశల్లో నాడు–నేడు ద్వారా రూ.13.24 కోట్లతో అభివృద్ధి పనులు ప్రభుత్వం చేపట్టనుంది. సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, సబ్ సెంటర్‌లు అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే పలు ఆస్పత్రుల్లో పనులు చివరి దశకు వచ్చాయి. రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం, అందులో భాగంగానే ఆస్పత్రులను అభివృద్ధి చేస్తుంది.

–ఎస్.కృష్ణారావు, సీహెచ్‌సీ సూపరింటెండెంట్, పాతపట్నం

ఆర్అండ్‌బీ స్థలాల్లో అక్రమ లేఅవుట్లు!



రావివలస సమీపంలోని ఆర్అండ్‌బీ రహదారికి ఆనుకొని వేసిన లేఅవుట్ రోడ్డు

సరుబుజ్జిలి: మండలంలోని పెద్దపాలెం, పాలవలస, రావివలస, చిన్నపాలెం గ్రామాల మధ్య ఉన్న దంతపురి బౌద్ధ క్షేత్రం సమీపంలో రియల్ ఎస్టేట్ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పెద్దపాలెం సమీపంలోని దంతపురి క్షేత్రంలో రియల్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమించి లేఅవుట్ల రహదారులు నిర్మాణాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గత కొద్దికాలంగా ఓ ప్రముఖ వ్యక్తి కనుసన్నల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రియల్ వ్యాపారులకు, ఈయన అండదండలు ఉండడం వల్ల ఆర్అండ్‌బీ రహదారులకు ఏమాత్రం గ్యాప్ లేకుండా లేఅవుట్ల రహదారులు నిర్మిస్తున్నారు. ఆర్అండ్‌బీ రహదారికి ఆనుకొని లేఅవుట్లు నిర్మించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమై తరచూ ప్రమాదాలు జరుగుతూ రాకపోకలకు అవస్థలు పడుతున్నామని స్థానిక ప్రజలు తెలిపారు. అధికారులు స్పందించి ఆర్అండ్‌బీ స్థలాలను పరిరక్షించాలని కోరుతున్నారు. ఆర్అండ్‌బీ జేఈ ఆంజనేయ నాయక్ వద్ద ఈ విషయం.. ప్రస్తావించగా రహదారి ఆనుకొని లేఅవుట్ల రోడ్లు వేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయన్నారు. వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ వివరణ కోరగా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకొంటామని వెల్లడించారు.